# గర్భిణీలకు నిలిచిన న్యూట్రిషన్ కిట్




**పౌష్టికాహారం అందక అవస్థలు**

**జిల్లాలో 10,450 మంది గర్భిణీలు ఎదురు చూపు**

**నేరేడుచర్ల , ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రులకు వచ్చే గర్భిణీలకు అందించే న్యూట్రిషన్ కిట్ల పంపిణీ నిలిపివేయడంతో పౌష్టికాహారం అందక మహిళలు అవస్థలకు గురవుతున్నారు. న్యూట్రిషన్ కిట్ల సరఫరాను సుమారు మూడు నెలలుగా నిలిపివేయడంతో గర్భిణీలకు పౌష్టికాహారం అందడం లేదు. గత ప్రభుత్వం మాతా శిశు మరణాలను తగ్గించడంతోపాటు సాధారణ ప్రసవాలు పెంచాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలని లక్ష్యంతో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీని చేపట్టింది.


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 24, జులై 2024 — 8 పేజీలు





కొంపలు కొల్లగొడుతున్న

# అధిక వడ్డీలు

అప్పులు కట్టలేక ఆస్తులు,ప్రాణాలు కూడా కోల్పోతున్న సామాన్యులు

పేదల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు

అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ పీల్చి పిప్పి చేస్తున్న వైనం

వడ్డీ వ్యాపారుల్లో ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగులు,వ్యాపారస్తులు ఉన్నట్లు వినికిడి

అధిక వడ్డీలకు ప్రజలు బలైతున్నా పట్టించుకోని అధికారులు




**చింతపల్లి, ప్రభాతవార్త:** నల్లగొండజిల్లా చింతపల్లి మండలంలో నిరుపేదలు,సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకొని కొంతమంది వడ్డి వ్యాపారులు బరితెగించి అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నట్లు తెలుస్తోంది.అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చేవారిలో కేవలం వ్యాపారస్తులే కాకుండా కొందరు ప్రైవేట్ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ....




# కొంపలు కొల్లగొడుతున్న అధిక వడ్డీలు

(మొదటి పేజీ తరువాయి..)

ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు సమాచారం.వీరంతా కలిసి అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ వ్యాపారాన్ని బిందాస్‌గా నడిపిస్తూ పేదల రెక్కల కష్టాన్ని దోచుకుంటూ వారి ఆస్తులను ,చివరికి మాన ప్రాణాలను కూడా దోచుకుంటూంటే సంబందిత అధికారులు తమకేమి పట్టనట్టు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రసుత్తం పెరిగిన ధరలతో సామాన్య కుటుంబం రోజువారిగా గడవడమే కష్టంగా మారిన తరుణంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు పిల్లల చదువులు, ఆడపిల్లల పెండ్లిళ్లు ఇలా తమ కుటుంబ అవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు.ప్రజల అవసరాలు అవకాశంగా తీసుకొని చెలరేగిపోతున్న వడ్డీ వ్యాపారులు వేల్లల్లో అయితే ప్రామిసరీ నోట్,లక్షల్లో అయితే ఆస్తి పత్రాలను తాకట్టు పెట్టుకుని రూ.100లకు రూ.10 నుంచి 20 వరకు అధిక వడ్డీలు గుంజుతూ తీసుకున్న అప్పులకు అసలుతో సహా వడ్డీకి చక్రవడ్డీ , బారువడ్డీ చెల్లించలేక ఆస్తిపాస్తులు విడిపించుకోలేక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తాయి.అనేకమంది ప్రజలు వడ్డీ వ్యాపారుల ఊబిలో చిక్కుకొని తీసుకున్న అప్పుతిరిగి చెల్లించలేక తాకట్టు పెట్టిన ఆస్తి పత్రాలను తిరిగి పొందలేక ,అప్పుతీరే మార్గం లేక చివరికి ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు.

### బ్యాంకుల్లో సామాన్యులకు అందని రుణాలు:

అత్యవసరాలకు బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు సవాలక్ష నిబంధనలు విదిస్తున్నారు. మధ్యవర్తుల ద్వారా కమీషన్లు ముట్టజెప్పి పనులు కానిచ్చేవారికే ప్రాధాన్యత ఇవ్వడంతో పేదలు, సామాన్యులు బ్యాంకుల్లో రుణాలు రావని ఆశలు వదులుకుంటున్నారు. ఒకవేళ ఎవరికైనా ఇచ్చినా మద్యవర్తుల కమీషన్‌లకే సగం డబ్బులు ఖర్చు అవుతున్నాయని వెనకడుగు వేస్తున్నారు. గత్యంతరం లేక చాలామంది తమ అత్యవసరాలకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు వాపోతూన్నరు. తీసుకున్న అప్పుకు అసలు చెల్లించలేక వడ్డీమీద వడ్డీ కట్టలేక ఓ దశలో తనఖా పెట్టిన ఆస్తులు తిరిగి పొందలేక వాటిని వదులుకుంటున్న వారి సంఖ్య అంతులేకుండా పోతుంది.చింతపల్లి మండల కేంద్రంలో వడ్డీ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.ప్రధానంగా ప్రైవేట్ ఉద్యోగులు ,వ్యాపారులు ఏజెంట్ల ద్వానా ఈ వ్యాపారాన్ని అధిక సంపాదనకు కేరాఫ్ అడ్రస్‌గా పెట్టుకుని అనువైన మార్గంగా ఎంచేకుంటున్నారు.

### ఆర్థిక సమస్యలను తట్టుకోలేక ఒకరు ఆత్మహత్య:

చింతపల్లి మండల కేంద్రంలో ఒక వ్యకినత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్ఐ భీమనమోని యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన పేర్ల వెంకట్‌రెడ్డి (51) చింతపల్లి మండల కేంద్రంలో మోటార్ రిపేర్ చేస్తూ జీవిస్తున్నాడు.హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న వెంకట్‌రెడ్డి తన ఇద్దరు కుమార్తెలకు వివాహాలు చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయాడు.దాంతో హైద్రాబాద్‌లో ఉండలేక మండల కేంద్రంలో చిన్న రేకుల షెడ్డులో ఉంటూ మోటార్లు రిపేర్ చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

### వడ్డీకి ఇచ్చే విధానం వేరు:

లక్ష రూపాయలు వడ్డీకి ఇస్తే ముందే రూ.30వేలు కట్ చేసుకొని రూ.70వేలు ఇస్తారు.ఆ మొత్తాన్ని వారినికి రూ.5 వేల చొప్పున 24 వారాలు వసూలు చేసుకునేవారు కొందరు.లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చి నెలనెలా నెలకు రూ.10 వేలనుండి 15 వేల వరకు తీసుకునేవారు మరికొందరు,వారం ఫైనాన్స్‌డైలీ ఫైనాన్స్‌ల పేరుతో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సామాన్య ప్రజలే కాదు చిరు వ్యాపారస్తులను వీరు టార్గెట్ చేసి వారి అవసరాలను ఆసరాగా తీసుకొని వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నా అడిగేవారే లేకపోవడం గమనార్హం..

### చింతపల్లి ఎస్ఐ వివరణ:

చింతపల్లి మండలంలో అధిక వడ్డీల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు.అలా ఎవరైనా ఇబ్బందులు పెడితే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాను,ప్రైవేట్ ఫైనాన్స్‌లు ప్రభుత్వ అనుమతులతోనే సాగించాలి.అలా కాదని ఎవరైనా అధిక వడ్డీల పేరుతో ప్రజలను మోసం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

## రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

*కోదాడ, ప్రభాతవార్త :*

మండల పరిధిలో జూన్ 28వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు విధిగా రైతు భీమా ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు దారులు మండలంలోని నాలుగు రైతు వేదికలలో ఏఈవోలకు ధరఖాస్తులు అందజేయాలన్నారు. రైతు భీమా ధరఖాస్తు చేసుకోవడానికి సదరు రైతులకు సంబంధించిన ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, నామిని, ఆధాకర్‌కార్డు, ధరఖాస్తు ఫారం, ఇది వరకే రైతు భీమాకు నమోదు చేసుకుని ఏదైనా కారణాల వల్ల నామిని మార్చుకోవడం, ఆధార్‌లో ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సవరించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాపుగల్లు రైతు వేదికలో రైతు భీమా ధరకాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నివారణ చర్యలు తీసుకోవాలి

*నడిగూడెం, జూలై23,ప్రభాతవార్త :*



మండలంలోని నడిగూడెం, తెల్లబెల్లి గ్రామాలను మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో అప్పారావు సందర్శించారు. శానిటేషన్ పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలను చేపట్టాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తెల్లబెల్లిలో ప్రజలు జ్వరాల భారిన పడుతుండడంతో పరిస్థితిని సమీక్షించారు. దోమల నివారణ చర్యలను తీసుకోవాలన్నారు. సంపద వనాలను పరిశీలించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే అంశాన్ని పరిశీలించారు. నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చార్టులు పంపిణీ

*చిట్యాల రూరల్, జులై 23, ప్రభాతవార్త:*

విద్యార్థుల విద్యాభివృద్ధికి చార్టులు ఎంతగానో దోహదపడుతాయని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ బాలగంగాధర్ తిలక్‌ల జయంతిని పురస్కరించుకొని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్ సబ్జెక్టులకు సంబంధించిన చార్టులతో పాటు వివిధ రకాల చార్టులను పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు జానకితో కలిసి ఆయన మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మర్చిపోయిన కీలక పదాలను, అక్షరాలను గుర్తుకు తెచ్చు కునేందుకు ఇలాంటి బోధనోపకరణ చార్టులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌లు దేశానికి చేసిన సేవలు కొనియాడారు.విద్యార్థులు చిన్నతనం నుండే మహనీయుల జీవిత చరిత్రను చదవటం అలవాటు చేసుకోవాలని, స్ఫూర్తిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, భారతి విమల, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలకు నిలిచిన న్యూట్రిషన్ కిట్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుతకాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలపాటు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత నిలిపివేశారు. పౌష్టికాహారం కిట్ల కోసం గర్భిణీలు వైద్యులను సంప్రదిస్తుండగా ఎప్పుడు వస్తాయో చెప్పడం లేదు. గతంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కమ్యూనిటి హెల్త్ సెంటర్లకు సైతం న్యూట్రిషన్ కిట్లను సరఫరా చేశారు. తర్వాత పూర్తిగా నిలిపివేసి, కేవలం మాతా శిశు ఆస్పత్రులకు మాత్రమే కిట్లు సరఫరా చేశారు. గత కొన్ని నెలలుగా అవి కూడా సరఫరా చేయడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ సమాచారం మేరకు ప్రస్తుతం జిల్లాలో 10,460 మంది గర్భిణీలు ఈ న్యూట్రిషన్ కిట్ల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిసింది. ప్రతి గర్భిణీకి రెండుసార్లు గర్భిణీల్లో పౌష్టికాహార లోపం నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రసవం వరకు రెండుసార్లు న్యూట్రిషన్ కిట్లు అందించేది. దీంతో గర్భిణీల్లో రక్త హీనత నివారణ, మాతా శిశు మరణాల రేటు తగ్గుతుందని, ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు పెరుగుతాయని ప్రభుత్వం భావించింది. పరీక్షల కోసం ప్రభుత్వ ఆస్ప త్రులకు వచ్చే వారికి వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకున్న గర్భిణీలకు 12 నుంచి 26 వారాల్లోపు ఆయా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనే కిట్లను అందించేవారు. రెండవ కిట్టు ప్రసవం కోసం వెళ్లే కమ్యూనిటి హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్యకేంద్రాల్లో 24 నుండి 34 వారాల్లోపు గర్భిణీలు చెకప్ కోసం వెళ్లినపుడు అందించారు. కిట్లలో సరఫరా చేసే న్యూట్రిషన్ ఆహారం మొదటి కిట్టులో మదర్ హార్లిక్స్, ఖర్జురా ప్యాకెట్, ఐరన్ సిరప్ బాటిళ్లు, నెయ్యి, పల్లిపట్టి ప్యాకెట్లు, ఒక కప్పు ఒక బాస్కెట్‌లో పెట్టి అందించారు. రెండవ కిట్‌లో బాసె ్కట్ బదులుగా బ్యాగులో పెట్టి వాటినే అందించారు. ఈ న్యూట్రిషన్ కిట్లతో గర్భిణీలకు పౌష్టికాహారం లభించేది. ప్రభుత్వం వెంటనే న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసి పౌష్టికాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు గర్భిణీ మహిళలు కోరుతున్నారు.

### న్యూట్రిషన్ కిట్లు సరఫరా కావడం లేదు...వైద్యాదికారి పున్న నాగిని

గతంలో మాదిరిగా గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు సరఫరా కావడం లేదని ఉన్నంత వరకు పంపిణీ చేశామని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యా దికారి పున్న నాగిని తెలిపారు. తిరిగి ప్రభుత్వం సరఫరా చేస్తేనే గర్భిణీ మహిళలకు అందజేస్తాతమని పేర్కొన్నారు.

## సొంతింటి కల నెరవేరకముందే పరలోకానికి పయనం

-రోడ్డు ప్రమాదంలో సీఆర్పీఎఫ్ జవాన్ మృతి



**కోదాడ, ప్రభాతవార్త** :ఎంతో సంతోషంతో సొంత ఇంటిని నిర్మించు కున్నానన్న వ్యక్తి అనూహ్యంగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన మంగళవారం ఉదయం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గాందీనగర్‌కు చెందిన చింతా రాజు (23) సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా పనిచేస్తున్నాడు. పట్టణంలోని ఉత్తం పద్మావతినగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకుంటున్నట్లు తెలిపారు. రాజు మంగళవారం ఉదయం నిర్మాణంలో ఉన్న ఇంటికి నీళ్లు కొట్టేందుకు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో పట్టణంలో బైపాస్ రోడ్డుపై హైద్రాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న కారును వెనకగా ఢీ కొట్టడంతో రాజు అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరకముందే మృతిచెందడం బాధాకరమని స్థానికులు, కుటుంబసభ్యులు విలపించడం పలువురిని కలచివేసింది. మృతుని తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు

**అనంతగిరి, ప్రభాతవార్త :** సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసే వారిని ఎట్టి పరిస్థితులల్లోను ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని అనంతగిరి ఎస్సై నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, ఫోటోలు, వీడియోలను వాట్సాప్ స్టేటస్ ద్వాఆర ఇతరులను కించపరిచిన, ఇతరుల వ్యాఖ్యాలను షేర్ చేసే ముందు పరిశీలను చేయాలని అన్నారు. ఇది నిజమో, కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివాదాస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలని, గ్రూప్ అడ్మిన్ కూడా పోస్టు పరిశీలన చేయాలని సూచించారు. అందరూ కూడా గ్రామాలలో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండాలన్నారు. పోలీసు మీడియాను పోలీసు శాఖ ప్రతి రోజు పరిశీలిస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ పోస్టు చేసే ముందు ఆలోచించి పోస్టు చేయాలని, లేనియెడల వారిపై, గ్రూప్ అడ్మిన్‌లపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై నవీన్‌కుమార్ హెచ్చరించారు.

## ఇప్పట్లో బాగు చేసే వారున్నారా

గుండాల ప్రభాతవార్త:

లక్షల రూపాయలతో మండల కేంద్రంలో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డు గోదాములు మరమ్మతులు నోచుకోక అధ్వానంగా మారుతున్నాయి. మోత్కూర్ మార్కెట్ యార్డుకు అనుబంధం ఉన్న సబ్ మార్కెట్ యార్డ్ గోదాములు గత నాలుగు సంవత్సరాలు క్రితం ఈదురు గాలుల బీభత్సానికి పూర్తిగా రేకులు ధ్వంసమయ్యాయి. వరి కోతల సీజన్ ప్రారంభమైనప్పుడు తూకం వేసిన బస్తాలను దిగుమతి చేసుకోవడానికి గోదాములు లేక కొనుగోలు నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నార. కొనుగోలు కేంరదానికి సమీపంలోనే లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోదాములు మరమ్మతులు నోచుకోక మూరి ముళ్ల పొదలు అల్లుకుపోతున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎదుటనే లక్షల రూపాయలతో నిర్మించిన గోదావరి శిథిలావస్థకు చేరి కూలిపోయాయి. పరిస్థితి దాపురించిన అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరవడం గమనార్హం. ప్రతి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ఎగుమతి చేసి మిల్లులోకి దిగుమతి చేస్తున్నారు. రైతుల వద్ద నుంచి దాన్నేని కొనుగోలు చేసేందుకు ప్రతి సీజన్‌లో మార్కెట్ యార్డుకు లక్షల రూపాయల ఆదాయము ప్రభుత్వం



నుండి చేరుతుంది. లక్షల రూపాయలతో వెచ్చించి నిర్మించి నిరూపయంగా మారడంతో ఎప్పుడు గోడలు కూలి ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని సమీప ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలకు సమీపంలో ఉన్న గుండాల సబ్ మార్కెట్ యార్డ్ గోదాముల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి రాబోయే సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ఇక్కడే దిగుమతి చేసుకునేలా అధికారులు ఏ మేరకు దృష్టి సారిస్తారో వేచి చూడాల్సిందే.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

### -తెలంగాణపై కేంద్రం వివక్ష
### -ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ర్రాష్టానికి నిధులుతేలేకపోయారు
### -తెలంగాణ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపారని, రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించకపోవడంపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీని నిధులు కేటాయించాలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణాపై దయ చూపలేదన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం పక్షపాతి వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్‌లో రాష్ట్ర ప్రాజెక్ట్‌లకు మొండి చేయి చూపిందని, కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతుందని, రాష్ట్రంలో నెమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడంపై ఎందుకు నోరు మెదపడం లేదనిఅన్నారు. తెలంగాణపై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రంతో కొట్లాడి తెలంగాణకు నిధులు తేవాలని కోరారు. లేకపోతే రాజీనామా చేయాలన్నారు. మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో నిధులు మళ్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టించుకుంటున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.



# గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మార్చి నుండి గ్రామ పంచాయతీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వము నుండి నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాలలో చాలా సమస్యలు పేరుకపోయాయని, అభివృద్ధి కుంటుపడిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, గ్రామ చెరువు పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం అనాజిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పంచాయతీ కార్యదర్శి స్వాతికి వివిధ సమస్యలను



పరిష్కరించాలని మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదూనూరి మల్లేష్, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపూరం వెంకటేష్, సీపీఎం నాయకులు ప్రజలు ఎండి.జహంగీర్, కడారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర అమరావతి సేవలు చిరస్మరణీయం

గుండాల ప్రభాతవార్త:



ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందిన మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం ఆమె మండలంలోని మరిపడగ గ్రామంలో నిర్వహించిన ఆమె సంతాప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమరావతి తన ఐదేళ్ల పదవీకాలంలో అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కన్నీళ్ల పర్యంతం అయ్యారు. అనంతరం పలువురు నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీలు మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీద పాండరీ, కోల్కొండ లక్ష్మి రాములు, గడ్డమీద పండరి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర అమరావతి సేవలు చిరస్మరణీయం

గుండాల ప్రభాతవార్త:

ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందిన మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం ఆమె మండలంలోని మరిపడగ గ్రామంలో నిర్వహించిన ఆమె సంతాప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమరావతి తన ఐదేళ్ల పదవీకాలంలో అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కన్నీళ్ల పర్యంతం అయ్యారు. అనంతరం పలువురు నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీలు మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీద పాండరీ, కోల్కొండ లక్ష్మి రాములు, గడ్డమీద పండరి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.






## ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

గరిడేపల్లి, జూలై 23 ప్రభాతవార్త

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు కానిస్టేబుల్స్‌ను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటీవల బ్యాటరీలు, మోటార్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగా వారిలో ఒకరు పోలీసుల కన్నుగప్పి పరారయ్యాడు. రెండురోజుల్లో పోలీసులు వెతికి పరారయిన నిందితున్ని పట్టుకొచ్చారు. సదరు వ్యక్తి బ్యాటరీలు దొంగతనం చేసే వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అయినప్పటికి నిందితుడు పరారు కావటాన్ని సీరియస్‌గా తీసుకున్న ఉన్నతాధికారులు క్రమశిక్షణారాహిత్యం కింద ఆసమయంలో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బత్తిని శ్రీనివాస్‌ను సస్పెన్షన్ వేటు వేశారు.

## బడ్జెట్‌తో పేదలకు ఒరిగిందేమిలేదు

గరిడేపల్లి,జూలై 23 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో పేద బడుగు బలహీన వర్గాలకు ఒరిగిందేమిలేదని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ఎంఎస్ భవన్‌లో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం 2024 – 25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆకలిచావులు పెంచేవిధంగా ఆహార భద్రత బడ్జెట్ ఉందన్నారు. పేద ప్రజలను విస్మరించేవిధంగా ఉందని, ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేసేవిధంగా ఉందన్నారు. కోట్లాది మంది ప్రజలకు పనులులేక అవస్థలు పడుతున్నారని, వారికి రక్షణగా నిలిచేవిషయంలో ఈబడ్జెట్ పూర్తిగా విఫలమైందన్నారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో పేదల జీవితాలు దుర్భరంగా మారాయని ఆరోపించారు. బడ్జెట్ కార్పోరేటర్లకు, పెట్టుబడిదారులకు ఉపయోగపడేవిధంగా బడ్జెట్ ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, బోయిళ్ల అర్జున్, వెంకటేశ్వర్లు, శ్రీను, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి
### -మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

ప్రభాతవార్త సూర్యాపేట:

సూర్యాపేట జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డిలతో కలిసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు వార్డులను సందర్శించి అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూర్యాపేట జనరల్ హాస్పిటల్ పరిశీలించేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రిని ఇప్పటికీ ఆహ్వానించామని, త్వరలో వారు ఆసుపత్రిని పరిశీలించి కావలసిన సదుపాయాలను గుర్తించి ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిలతో సంప్రదింపులు చేసి నిధుల కేటాయించేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ జనార్ధన్, డాక్టర్ నరసింహ, డాక్టర్ సంధ్య ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎంపీపీ రూ.20వేల ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన చామకూర వెంకన్న ఇటీవల మృతి చెందగా మంగళవారం మాజీ ఎంపీపీ ఊకంటి అరుణ బుచ్చిరెడ్డి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు.

# సమస్యల నిలయంగా మోడల్ స్కూల్

మఠంపల్లి జూలై 23 ప్రభాతవార్త

పేద పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న మోడల్ స్కూల్ సమస్యల నిలయంగా మారింది. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకు వసతులు లేక ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలోని జాన్‌పహాడ్ రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్ సమస్యల నిలయంగా మారింది. పాఠశాలలో పిల్లలు చదివేందుకు తగిన వసతులు లేక విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోతున్నప్పటికీ ఉపాధ్యాయు లు మాత్రం ఏమీ పట్టనున్నట్లు వ్యవహరించడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. మఠంపల్లిలోని మోడల్ స్కూల్‌లో తరగతి గదులకు తలుపులు విరిగి పోయి ఫ్యాన్లు విరిగిపోయి నిరుపయోగంగా మారాయి. మరుగుదొడ్లకు డోర్లు లేక బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సుమారు 440 మంది పిల్లలు 6వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో 730 మంది విద్యార్థులుండగా ప్రస్తుతం 440మంది ఉన్నా రంటే దీనిని బట్టే అర్థమవుతుంది పాఠశాలలో వసతులు ఏ విధంగా ఉన్నాయో.. మండలం చుట్టుపక్కల ఉన్న తండాలనుండి ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తుంటారు. పాఠశాల భవనం పైకప్పు పూర్తిగా శిథిలమై వర్షం వస్తే విద్యార్థులు ఉండలేనంతగా మారిపోయింది. తరగతి గదుల్లో 50 ఫ్యాన్లు ఉండగా అందులో సగానికిపైగా పనిచేయడం లేదు. మరుగుదొడ్లకు, తరగతి గదులకు డోర్లు లేకపోవడంతో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ల్యాబ్ లో పరికరాలు దుమ్ము ధూళితో నిండిపోయి ఉన్నాయి. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవడం, పాఠశాల పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ సరిగా లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌ను వివరణ కోరగా పాఠశాలలో ఉన్న అసౌకర్యాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పాఠశాలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఆయన అన్నారు.

### తలుపులు లేని తరగతి గదులు - విరిగిన ఫ్యాన్లు

### నిరుపయోగంగా మరుగుదొడ్లు

### ఇబ్బందులు పడుతున్న బాలికలు




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 23 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటనతో అధికారుల్లో హడల్

### ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

### విద్యతోనే అభివృద్ధి, సమయాన్ని సద్వినియోగపరుచుకోవాలి

### విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్

నార్కట్‌పల్లి, జులై 23 ప్రభాతవార్త



సుడిగాలి పర్యటనలతో మండలంలోని అధికారుల్లో హడల్ పుట్టించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.దాదాపు రెండు మూడు గంటలు మండలంలోని గ్రామాలలో పర్యటించి పలు శాఖలను ఆకస్మిక తనిఖీ చేశారు.నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు.ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను పరిశీలించారు.కార్పొరేటుకు ధీటుగా విద్యాప్రమాణాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.తరగతి గుదలలో కలియతిరుగుతూ విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు.పాఠశాల వాతావరణంలో ఎంతో ప్రశాంతత ఉందని విద్యార్థులు ఇటువంటి వాతావరణాన్ని సద్వినియోగపరుచుకుని ఉపాధ్యాయులు అందించే విద్యాబోధనను పూర్తిగా అర్థం చేసుకుని జీవితంలో వాటిని అలవరుచుకోవాలని విద్యార్థులకు బోధించారు.పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.విద్యార్థులకు స్వయంగా పాఠాలు చెప్పి తనలోని ఉపాధ్యాయున్ని మేల్కొలిపారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చెందేలా చూడాలని, విద్యాప్రమాణాలు పేంచే విధంగా అధ్యాపకులు కొత్త కొత్త విధానాలను అవలంబించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.మధ్యాహ్న భక్షజన పథకం అమలును పరిశలించి తగు సూచనలను అందించారు.పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని, తరగతి గదులు, టాయిలెట్స్ మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని,మరో మూడు అదనపు టాయిలెట్లను ఉపాధి హామీ కింద చేపట్టాలని ఎంపిడిఓకు ఆదేశిస్తూ, అందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అదే నైపుణ్యాభివృద్ధికి పాఠశాలకు రెండు కంపూటర్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.విద్యార్యధలకు గుణాత్మక విద్యను అందించాలని, సెలవు పెట్టకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావద్దని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిప్యూటి ఇంజనీర్ మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ దాడుల్లో బాల కార్మికుడికి విముక్తి

చింతపల్లి, 23జులై, ప్రభాతవార్త:

చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలో 17 సంవత్సరాల బాల కార్మికులతో పని చేయిస్తున్న ఒక షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలోని కట్టెల శ్రీశైలం తన రక్షిత బైక్ పాయింట్ షాప్‌లో కలకొండ సిద్ధు అనే 17 ఏళ్ల బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని పనులు చేయిస్తుండగా,మంగళవారం దేవరకొండ సబ్ డివిజన్‌కు సంబంధించిన ఆపరేషన్ ముస్కాన్ టీం ఆకస్మిక దాడుల్లో చైల్డ్ లేబర్ పని చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.ఆపరేషన్ ముష్కన్ టీం ఫిర్యాదు మేరకు షాప్ యజమానిపై కేసు నమోదు చేసి బాల కార్మికుడి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే అట్టి యజమానులపై కేసులు నమోదు చేస్తామని ,పిల్లలను చదువుకోనివ్వాలని,ప్రసుత్తం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాద్యాయులు మెరుగైన విద్యను అందిస్తున్నారని ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని బడిలో చేర్పించాలని ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.మండలంలో ఎక్కడైనా బాలకార్మికుల కనబడితే వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## విధులకు గైర్హాజరయితే చర్యలు తప్పవు

### ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


నార్కట్‌పల్లి, జులై 23 ప్రభాతవార్త

ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు పట్టిక, మందులు, డెలివరి రూమ్, వ్యాక్సినేషన్ గది, ల్యాబ్, వార్డులు అన్నింటిన నిశితంగా పరిశీలించి కావలసిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అన్ని పడకలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వైద్యాధికారి డా॥ఆదిత్యకు ఆదేశించారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఇన్‌పేషెంట్లను, ఔట్ పేషెంట్లకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకుని ప్రతి పేషెంట్ వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.యునాని ఆస్పత్రిని సందర్శించి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు.రోగులకు పూర్తి స్థాయిలో సేవలందించాలని, ఏమూనా సమస్యలు తలెత్తుతే తనకు సమాచారమందించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసకుంటామని ఆయన తెలిపారు.ఆయన వెంట డిఆర్‌డిఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిప్యూటి ఇంజనీర్ మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన విద్యా బోధన చేయాలి

### పిహెచ్‌సీలలో వైద్యులు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



ప్రభాతవార్త, సూర్యాపేట:

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజ్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం చివ్వేంల, మోతే మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చివ్వేంల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చచేసి కలెక్టర్ విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మోతే పిహెచ్‌సిని తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. తదుపరి మెడికల్ రికార్డ్, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. పిహెచ్‌సికి వచ్చే రోగులకు టెస్ట్‌లు చేపట్టి వచ్చే రిపోర్ట్ ఆధారంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మోతే తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసి రికార్డ్ నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన దరఖాస్తులను పరిష్కరించి రైతుల సమస్యలు తీర్చాలని అధికారులకు సూచించారు. తదుపరి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ని కలెక్టర్ పరిశీలించి గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల మార్పుల చేర్పులను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోతే ఎంపీడీవో హరిసింగ్ నాయక్, తహసిల్దార్ సంఘమిత్ర, మెడికల్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యను విమర్శిస్తే సహించేది లేదు

ఆలేరు ప్రభాతవార్త:

నిరంతరం ప్రజల కోసం పనిచేసే బడుగు బలహీన వర్గాల నేత, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను విమర్శిస్తే సహించేది లేదని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్థంపర్థంలేని ఆరోపణలతో మాజీ ఎమ్మెల్యే సునీత విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. రాజకీయ ఉనికిని కోల్పోయి ప్రజలకు దూరమయ్యామనే బాధతో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే ప్రజలు ఊరుకోరని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తే ప్రజల తగిన రీతిలో బుద్ధి చెబుతారన్న విషయాన్ని బీఆర్ఎసన నేతలు గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, జిల్లా మహిళ అధ్యక్షులు నీలం పద్మ, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, చిక్క శ్రవణ్, కొన్నే మల్లేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలన్నను మంత్రి పదవి వరించాలని

## కాచారంలో మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఆలేరు, కాచారానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి మొక్కు తీర్చుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ కమిటీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం పాల్గొన్న కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పెరపు రాములు, జెట్టి సిద్ధులు, మోరిగాది దశరథ, కొన్ని మల్లేష్, బందు శ్రీనివాస్, పల్లె



రాజాలు, ఎడ్ల రామ్ రెడ్డి, ఇప్ప రాజయ్య, సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సామా ప్రశాంతి, కాచారం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూనివర్సిటీ విజేతగా నిలిచిన జాగృతి

### -విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 2,4,6 సెమిస్టర్ ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి యూనివర్సిటీ విజేతగా3 నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీ 2,4,6 సెమిస్టర్ ఫలితాలలో 10/10 అత్యుత్తమ ఫలితాలు సాధించిన జాగృతి కళాశాల విద్యార్థులు 13 మంది కాగా 9.0, అంత కంటే ఎక్కువ 217 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. యూనివర్సిటీ చరిత్రలోనే అత్యధికంగా బిబిఏ(సీఏ) గ్రూప్ నందు 81.5శాతం ఫలితాలను సాధించడంతో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు



ప్రత్యేకంగా ప్రోత్సాహక బహుమతులను అందించారు. ప్రతి సంవత్సరం యూనివర్సిటీ ప్రకటించే గోల్డ్ మెడల్ సాధనలో ముందు వరుసలో ఉండేలా ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బాధ్యతాయుతమైన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్, దివ్యాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని, దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా విహెచ్‌పిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎందరో దివ్యాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి, చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని ఆయన అన్నారు. స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిచో దివ్యాంగుల, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ ఉపేందర్, జాగిల్లపురం ఐలయ్య, సింగారం రమేష్, రజిత, పద్మ, శ్రీను, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రైతుబంధు రైతు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని దుర్గేశ్వరి కోరారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుబంధు, రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆగస్టు 5వ తేదీ వరకు రైతు బీమా అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్‌లతో పాటు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వారందరూ అర్హులని అన్నారు. తుర్కపల్లి ఏఈఓ పృధ్వీరాజ్, మాదాపూర్ ఏఈఓ కిరణ్ కుమార్, వాసాల మరి ఏఈఓ ఉమారాణి, దత్తాయిపల్లి ఏఈఓ జెస్సి, పల్లెపహాడ్ ఏఈఓ దివ్య, గంధమల్ల ఏఈఓ తిరుమలరావులకు ఆ గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### -సీపీఎం ఆలేరు కార్యదర్శి దూపాటి వెంకటేష్ డిమాండ్

ఆలేరు ప్రభాతవార్త:



ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల కష్టాలు పట్టించుకునే నాధుడే లేడని సీపీఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రం శర్బనపురం, తూర్పుగూడెం, గోళనుకొండ గ్రామాలలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, నరేందర్, లక్ష్మి, చంద్రకళ, సంగి రాజు, అందే అంజయ్య, యాదమ్మ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:




ప్రీమియర్ ఎక్స్‌ప్లోసివ్స్ భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని మంగళవారం ముందుగా ప్రీమియర్ ఎక్స్ప్లోజింగ్ జెండా ఎగరవేశారు. అనంతరం ఆలేరు పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ మజ్దూర్ సంఘ్ రాజకీయాలకు అతీతంగా కార్మికుడే కార్మిక నాయకుడిగా పనిచేసే లక్ష్యంగా కార్మికులు దేశభక్తి జాతీయ భావాలకు అనుగుణంగా త్యాగు తపస్ అవురు బలిదాన్ అనే సిద్ధాంతాలతో పనిచేస్తుందని, కార్మిక సంఘం దినదినం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పల్లా జోగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జలందర్, చిరిగే శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ఆలేరు ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కొమరయ్య, పనగట్ల లక్ష్మణ్ గౌడ్, సుభాష్ రాము చిన్న లక్ష్మణ్ పోశెట్టి, మాజీ సర్పంచ్ యాట పెంటయ్య, ఒగ్గు కృష్ణ, ఆంజనేయులు నరేష్, కుమార్, పెద్ద బాలయ్య, వెంకటేష్, సీత యాదగిరి, బిక్షపతి, శెట్టయ్య, చంద్రమౌళి, వెంకటేష్ పాల్గొన్నారు.

# సూపర్ కిడ్స్‌కు వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘన సన్మానం

నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త

28 నెలలకే 15 ని.లకు 150 ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన స్థానిక రిటైర్డ్ టీచర్ గుండా రామ్మూర్తి మనవరాలు శ్రీరంగం ఉపాసన, ప్రముఖ వ్యాపారవేత్త ఒరుగంటి పవన్‌కుమార్ రేణుకల కుమారుడు ఒరుగంటి రేయాన్స్ మంగళవారం నేరేడుచర్లలో వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కేవలం రెండున్నర సంవత్సరాల వయసులోనే రాష్ట్రాల, జంతువులు, పండ్లు, కూరగాయలు, అడవి జంతువులు, వ్యవసాయ జంతువులు,పక్షులు, మంచు జంతువులు తదితరాలను గుర్తించి 15 నిమిషాల్లోనే 150 పేర్లను చెప్పడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇ ంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మినరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరి అశోక్, వాసవి క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ సోమప్పఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కందిబండ శ్రీనివాస్, ఒరుగంటి శ్రీనివాస్, మాశెట్టి సైదయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,



ఈగశ్రీనివాస్, కట్టమూరి మధు,పాల్వాయి గోపాలకృష్ణ, పాల్వాయి ప్రభాకర్, గజ్జల కోటేశ్వరరావు, తడకమల్ల పరమేశం, పొతుగంటి సత్యనారాయణ, ఒరుగంటి ప్రవీణ్, ఒరుగంటి సంతోష్, ఒరుగంటి రూపా రేణుక, గుండా రామ్మూర్తి కనకలక్ష్మి, సంతోష్, స్వప్న, శ్రీరంగం అనూష, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ హెయిర్ సెలూన్ వ్యతిరేకిస్తూ ఆందోళన

నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో కార్పోరేట్ సెలూన్ సంస్థ ఏర్పాటు ప్రతిపాదిత ఆవరణలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ నేరేడుచర్లలో కార్పోరేట్ సెలూన్ ఏర్పాటు వల్ల నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న తమకు కార్పోరేట్ వ్యవస్థతో వీదినపడాల్సి వస్తుందని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, జిల్లా కమిటి సభ్యులు ఇటుకూరి నాగరాజు, ఉపేందర్, రమేష్, నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవ అధ్యక్షులు మొగరాల వాసు, గౌరవ అద్యక్షులు మొగరాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కాపర్తి శ్రీను, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, కార్యదర్శి మేడిపల్లి నాగయ్య, కోశాధికారి పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి, కాపర్తి యాదగిరి, ఉదయ్, రాంప్రసాద్,



తిరుమలగిరి నాగేశ్వరరావు, తిరుమలగిరి నాగయ్య, మొగరాల సుందర్, కాపర్తి వరుణ్, సమ్మెట వెంకన్న, పేరూరి సైదులు, పేరూరి నాగయ్య, మొగరాల మల్లయ్య, నాగరాజు, సతీష్, తిరుమలగిరి ఉపేందర్, కార్తీక్, శివ, హరీష్, సాలయ్య, శివ, నాగరాజు, తిరుమలగిరి వెంకన్న, వీరబాబు, నాగెల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో మంగళవారం జరిగిన వన మహోత్సవ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పాల్గొని పారిశుద్ధ్యం, పరిశుభ్రతపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పురవీధుల్లో, మురికి కాలువల్లో, ఇంటి పరసరాల్లో, పశువుల కొష్టాలలో నిల్వఉండే మురికి నీటిని ప్రతి నిత్యం తొలగించి శుభ్రపరచాలని కోరారు. డెంగ్యు, చికెన్ గున్య, మలేరియా, టైఫాయిడ్ వివిధ రకాల విష జ్వరాలను అరికట్టేందుకు, దోమలను పూర్తి స్థాయిలో నివారించాలన్నారు. మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలన్నారు. ప్లాంటేషన్, శానిటేషన్, క్లోరినేషన్ పనుల పట్ల ప్రతి నిత్యం శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ, కోటేశ్వరి, రామిరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తులు అందజేయాలి

మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని 14గ్రామ పంచాయితీల రైతులు, రైతు బీమా పథకం పొందుటకు ఆగష్టు 5వ తేది లోపులో స్థానిక వ్యవసాయాధికారులకు రైతు బీమా దరఖాస్తులను అందజేయాలని కోరారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డుల జిరాక్స్‌లు దరఖాస్తు ఫారంనకు జతపరచాలని తెలిపారు. గతంలో రైతు బీమా పథకం కొరకు దరఖాస్తులు చేయని వారు ఈ మద్య కాలంలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన వారు, 18 సంవత్సరాల వయసు నుంచి 59 సంవత్సరాల వయసుగల రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలోగానీ, స్థానికంగా ఉండే ఉప వ్యవసాయాధికారులకు గానీ, వ్యవసాయశాఖ సిబ్బందికి గానీ రైతు బీమా దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# శ్రద్ధగా చెట్లను పెంచాలి, కాలుష్యంను నివారించాలి

### - జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం

మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ ఆవరణలో మంగళవారం జరిగిన వన మహోత్సవ కార్యక్రమాల్లో జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, ఇండస్ట్రీయస్ ప్రమోషన్ అధికారి భరత్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు భారీ స్థాయిలో మొక్కలు నాటి శ్రద్ధగా చెట్లను పెంచాలని కోరారు. మై హోం ఇండస్ట్రీయస్ వారు ప్రతి సంవత్సరం వేలాది మొక్కలను నాటి శ్రద్ధగా చెట్లను పెంచుతున్నారని అభినందించారు. తదుపరి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కాలనీలోగల కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కూన్‌రెడ్డి మీనారెడ్డి దంపతులకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, సురభి సైదులు, గంగాధర్, వెంకటేశ్వర్లు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పూలమాలలతోఅలంకరణ, అభిషేకములు, తమలపాకులతో సహస్రనామ అర్చనలు, పారాయణములు,అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కదలాలి

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు సైదులు మాదిగ

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త

ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణకై ఆగష్టు 9న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే ఛలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమానికి మాదిగలంతా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నన్నెపంగు సైదులు మాదిగ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అణగారిన మాదిగ వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరు ఢిల్లీ కార్యక్రమానికి తరలి రావాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేసే విధంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేళ్లచెరువు ముక్కంటి మాదిగ, పెదపంగు కాటమయ్య మాదిగ, రడపంగు రాము మాదిగ, కస్తాల రవిమాదిగ, కందుకూరి రాము మాదిగ, కస్తాల సైదులుమాదిగ, స్వర్ణలత, అమరవరపు అఖిల, త్రివేణి, ప్రియాంక, రేణుక తదితరులు పాల్గొన్నారు.















# మాఫీ వివరాలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్







**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఏపీజీవీబీ బ్యాంకులను జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సందర్శించి రుణ మాఫీ జరుగుతున్న విధానంపై ఆరా తీశారు. అలానే ఒక లక్ష లోపు రుణ మాఫీ జరిగిన రైతులతో నేరుగా మాట్లాడారు. రుణ మాఫీ జరిగిన రైతులకు వెంటనే రెన్యువల్ చేయాలని బ్యాంకు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, ఎల్‌డిఎం శివ రామకృష్ణ, ఎడిఏ పద్మావతి, ఎమ్మార్ో వెంకటేశ్వర్లు, ఏఓ రాజేష్ కుమార్, ఓఈఓలు, ఆర్ఐ విజయసింహ రెడ్డి పాల్గొన్నారు.

